సమాచార విభాగం, కేంద్రీయ కార్యాలయము
ఎస్. బి. ఎస్ మార్గ్, ముంబాయి-400001
ఫోన్: 91 22 2266 0502/ ఫ్యాక్స్: 91 22 2266 0358

భారతీయ రిజర్వు బ్యాంకు
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

**ఆగస్ట్ 16, 2019**

**బ్యాంకింగ్ నియంత్రణ చట్టం 1949, సెక్షన్ 35ఎ తోపాటు సెక్షన్ 56 క్రింద (ఏఏసియస్) నిర్దేశాలు – డా.శివాజీరావు పాటిల్ నీలంగేకర్ కో ఆపరేటివ్-బ్యాంక్ లిమిటెడ్ (మహారాష్ట్ర) – సర్వ సంఘటిత నిర్దేశాల పొడిగింపు**

బ్యాంకింగ్ నియంత్రణ చట్టం 1949, సెక్షన్ 35ఎ సబ్- సెక్షన్ (1), తో పాటు సెక్షన్ 56 క్రింద తనకు సంక్రమించిన అధికారాలతో భారతీయ రిజర్వు బ్యాంకు ప్రజల మేలుకై డా.శివాజీరావు పాటిల్ నీలంగేకర్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, నిలంగా, లాతూర్ జిల్లా, మహారాష్ట కు ఆరు నెలల పాటు అమలులో ఉండేలా ఫిబ్రవరి 16, 2019 వ తేదీ పని ముగింపు వేళల నుండి ఆగస్ట్ 15, 2019 వరకు నిర్దేశాలను జారీ చేసింది. భారతీయ రిజర్వు బ్యాంకు ఇపుడు ఈ ఆదేశాలను రెండు నెలల కాలానికి ఆగస్ట్ 16, 2019 నుండి అక్టోబర్ 15, 2019 వరకు తిరిగి పొడిగించింది. ఈ ఆదేశాల నియమానుసారం అనేక ఆంక్షలు మరియు / లేదా నగదు ఉపసంహరణ / డిపాజిట్ల స్వీకరణపై గరిష్ఠ పరిమితులు ఉంటాయి. వివరాలతో కూడిన ఆదేశాల నకలును ఆసక్తి గల ప్రజల పరిశీలనార్ధం బ్యాంక్ పరిసరాలలో ఉంచడం జరుగుతుంది. పరిస్థితులను బట్టి రిజర్వు బ్యాంకు తమ ఆదేశాలలో మార్పు చేసే అవకాశాన్నిపరిశీలించవచ్చు. ఈ పై నిర్దేశాలు జారీ చేయబడిన కారణంగా, బ్యాంక్ లైసెన్స్ ను భారతీయ రిజర్వు బ్యాంకు రద్దుచేసినట్లుగా ఎంతమాత్రం భావించరాదు. వారి ఆర్థిక పరిస్థితి మెరుగయ్యేవరకు, కొన్ని నిబంధనలతో బ్యాంక్ తమ కార్యకలాపాలను కొనసాగిస్తుంది.

**యోగేష్ దయాళ్**
**చీఫ్ జనరల్ మేనేజర్**

**పత్రికా ప్రకటన: 2019-2020/457**